పల్స్‌పోలియోపై అవగాహన

చందుర్తి, ఫిబ్రవరి 29 : మార్చి 3 నుంచి నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమంపై మండల వైద్యాధికారి సంపత్ కుమార్ ఏఎన్ఎం,అంగన్వాడీ టీచర్లకు గురువారం అవగాహన కల్పించారు. చందుర్తి, రుద్రంగి మండలాల పరిధిలో నాలుగువేల మంది ఐదు సంవత్సరాల్లోపు చిన్నారులను గుర్తించామని తెలిపారు. ఇక్కడ అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ ఎనగందుల సత్యనారాయణ, S/o. విశ్వనాథం, R/o. నెహ్రూనగర్, సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం దీని యొక్క విస్తీర్ణం: 180.55 చ.గజాలు దీని యొక్క సర్వేనెంబరు. 202/D, తంగళపల్లి గ్రామం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 29-02-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల. జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ దొంతి రాజయ్య, S/o. మల్లయ్య, R/o. H.No. 3-24/4, రహీంఖంపేట్ గ్రామం ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీ స్థలం దీనియొక్క మొత్తం విస్తీర్ణం: 605.00 చ.గజాలు దీని యొక్క సర్వేనెంబరు. 106/ఉ, రహీంఖంపేట్ గ్రామం, ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 10-01-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్దార్థనగర్, సిరిసిల్ల. జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319447-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME

★I, RAKAM DAMODER, S/o. Rakam Narsaiah, R/o. 9-7-252, Vittal Nagar, Post Godavarikhani, Ramagundam, Peddapalli-505 214. Changed My Name as "RAKAM DAMODAR".
NT-328051

★I, MARAM THIRUPATHI, S/o. Kistaiah, R/o. 4-99, Julapalli, Peddapalli, TS, have Changed My Name as MARAM THIRUPATHI YADAV, S/o. Kistaiah.
NT-328051

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రారంభమైన ఇంటర్ సెకండియర్ పరీక్షలు

- జిల్లా వ్యాప్తంగా 3,665 మంది విద్యార్థులు హాజరు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 29: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జిల్లా వ్యాప్తంగా గురువారం ప్రశాంతం వాతావరణంలో ప్రారంభమైనట్లు డీఐఈవో సీహెచ్ మోహన్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 18 పరీక్షా కేంద్రాల్లో 3,779 మంది విద్యార్థులకు 3,665 మంది విద్యార్థులు (జనరల్ విభాగంలో 3,245 మంది, ఒకేషనల్ విభాగంలో 420 మంది) హాజరు కాగా రెండు విభాగాల్లో కలిపి 114మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. ప్రశాంతమైన వాతావరణం లో జరిగినట్లు డీఐఈవో మోహన్‌కుమార్ వెల్లడించారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 29 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు 262 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 259 మంది విద్యార్థులు హాజరయ్యారని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మల్లారెడ్డి అన్నారు.

కోనరావుపేట, ఫిబ్రవరి 29 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షకు 232 మంది పరీక్షలు రాయనుండగా 232 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు.

రుద్రంగి, ఫిబ్రవరి 28: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 59 మంది హాజరైయ్యారని ప్రిన్సిపాల్ గంగయ్య, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ సంతోష్‌కుమార్ తెలిపారు.

రమాణారెడ్డిపై పీడీయాక్ట్ అమలు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 29 : భూ తగాదాల్లో తలదూర్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రిపోర్టర్ రమణారెడ్డిపై పీడీయాక్ట్ అమలు చేసి చర్లపల్లి జైలుకి తరలించినట్లు టౌన్ సీఐ కరుణాకర్ గురువారం తెలిపారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల మున్సిపల్ పరిధి చంద్రంపేటకు చెందిన పాతూరి రమణారెడ్డి రిపోర్టర్‌గా పనిచేస్తూ ఇతర భూ సమస్యల్లో తలదూర్చి డబ్బులు వసూలుకు పాల్పడుతూ భయభ్రాంతలకు గురిచేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పీడీయాక్ట్ అమలు చేయడానికి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ టౌన్ పోలీసులు పీడీ యాక్ట్ ఉత్తర్వులు అందజేసి గురువారం చర్లపల్లి జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

పీడీయాక్ట్ పత్రాన్ని అందజేస్తున్న వేములవాడ టౌన్ పోలీసులు

మానసిక ఒత్తిడి దూరం చేసే 'కిరణం'

- ఇన్‌చార్జి జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత
- అన్ని వయస్సుల వారి కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్
- కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నంబర్ 18004253333ఏర్పాటు

కలెక్టరేట్, ఫిబ్రవరి 29 : ఉరుకులు పరుగుల జీవితంలో వ్యక్తిగత, విధి నిర్వహణలో పని ఒత్తిడితో చాలా ఇబ్బంది పడుతున్నారు. కొందరు ఒత్తిడిని తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇలాంటి వారు మానసికంగా కుంగిపోకుండా కౌన్సెలింగ్ ఇవ్వడం కోసం కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఒక హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇన్‌చార్జి వైద్యాధికారి డాక్టర్ రజిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు, యువత, మానసిక సమస్యలతో బాధపడే అందరి మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకు 18004253333 నంబర్‌ను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ప్రోగ్రామ్ అధికారి డా.నయిమా జహా(సైకాలజిస్టు) ఆధ్వర్యంలో ఈ హెల్ప్‌లైన్ కేంద్రం 24/7 పనిచేస్తుందన్నారు. విద్యార్థులు, యువత మానసిక ఒత్తిడిని దూరం చేసేందుకు తమ కేంద్రంలో సైకియాట్రిస్ట్, సైకోథెరపిస్టు ఇతర సిబ్బంది అందుబాటులో ఉంటారని వివరించారు. కేంద్రం సేవలు వినియోగించుకొని మానసిక సమస్యలను దూరం చేసుకోవాలని, ప్రశాంతంగా జీవించాలని విద్యార్థులందరూ పరీక్షల్లో విజయం సాధించాలని డాక్టర్ రజిత ఆకాంక్షించారు.

అభివృద్ధి లక్ష్యంగా ముందుకు

- చైర్‌పర్సన్ జిందం కళ
- మున్సిపల్ సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 29: పట్టణాభివృద్ధే ప్రథమ లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తున్నదని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గం సర్వసభ్య సమావేశం అనంతరం అజెండాలో ఆమోదం తెలిపిన అంశాలను ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. తాగునీటి నిర్వహణలో భాగంగా రగుడు ఫిల్టల్ బెడ్ నీటి పంపింగ్ మోటర్ల మరమ్మతు పనుల కోసం రూ.5లక్షలు, రంజాన్ వేడుకలను పురస్కరించుకుని ఈద్గాలు, మసీద్‌ల వద్ద మౌలిక వసతులు కల్పన కోసం రూ.2లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్నపూర్ణ క్యాంటీన్ మరో సంవత్సరం పాటు కొనసాగింపునకు రూ.16.58లక్షలు, పట్టణంలోని పలు జంక్షన్లలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, మరమ్మతుల కోసం రూ.5లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. వీటితో మరో ఎనిమిది అంశాలకు పాలకవర్గం ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.

5కే రన్‌ను విజయవంతం చేద్దాం

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 29: మాదకద్రవ్యాల నిర్మూలనపై జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మార్చి 3న నిర్వహించే 5కే రన్‌ను విజయవంతం చేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మార్చి 3న జిల్లా కేంద్రంలో జరిగే 5కే రన్ వివరాలను వెల్లడించారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యయులు కావాలని పేర్కొన్నారు. 5కే రన్‌లో జిల్లాని యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆసక్తి గల వారు https//froms.gle/d7RmMcdcsN94eHfu6 అనే వెబ్‌సైట్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన 13మంది విజేతలకు సైకిళ్లను బహుమతులుగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత నడుం బిగించాలి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 29: మాదక ద్రవ్యాల నిర్మూలనకు యువత, విద్యార్థులు నడుం బిగించాలని ఎస్ఐ సుధాకర్ పేర్కొన్నారు. యాంటీ డ్రగ్స్‌పై వ్యవసాయ కళాశాల, గురుకుల డిగ్రీ కళాశాలల్లో అవగహన సదస్సును నిర్వహించి, మాట్లాడారు. కార్యక్రమంలో మండలం వ్యాప్తంగా యువత అధిక సంఖ్యలో పాల్గొని విజవయంతం చేయాలని సూచించారు. ఇక్కడ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఉన్నారు.

స్వగ్రామానికి గల్ఫ్ మృతదేహం

భూమయ్య (ఫైల్)

చందుర్తి, ఫిబ్రవరి 29: చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి భూమయ్య (47) గుండెపోటుతో 20 రోజుల క్రితం సౌదీ అరేబియా దేశంలోని నజరాన్ ప్రాంతంలో మృతి చెందగా మృతదేహం గురువారం స్వగ్రామానికి చేరుకున్నది. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి, గ్రామస్తుల కథనం ప్రకారం, భూమయ్య ఉపాధి కోసం 10 సంవత్సరాల క్రితం సౌదీ దేశం వెళ్లాడు. విరామంపై ఇండియాకు తిరిగివచ్చి జనవరి 26వ తేదీన మళ్లీ వెళ్లాడు. అక్కడ కంపెనీలో పనిలేకపోవడంతో బయట పనిచేసేందుకు ప్రయత్నిస్తుండగా, గుండెపోటు వచ్చింది. స్నేహితులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి మృతి చెందాడు. 20 రోజుల అనంతరం మృతదేహం ఇంటికి చేరడంతో భార్య లక్ష్మి, కుమారుడు మారుతి, కూతురు కళ్యాణి, కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి, గల్ఫ్ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఒకేసారి రెండు ఉద్యోగాలు

- ప్రతిభ చాటిన ఆశిరెడ్డి పల్లి గ్రామ యువతి అంచె వనజ

అంచె వనజ

చందుర్తి, ఫిబ్రవరి 29: ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువతకు ఉద్యోగం రావడమే కష్టం.. అందునా ప్రభుత్వ ఉద్యోగం పొందాలంటే ఎంతో శ్రమించాలి. అయితే, ఓ యువతి ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై ప్రతిభను చాటింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఆశిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన అంచె వనజ (అర్చన) ఇటీవల వెలువడిన ప్రభుత్వ గురుకుల పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంగ్లిష్ టీచర్ ఫలితాల్లో ఉద్యోగాన్ని సాధించింది దానికి సంబంధించిన అపాయింట్‌మెంట్ లెటర్‌ను సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఎల్బీ స్టేడియంలో తీసుకున్న ది. అలాగే 29వ తేదీన వెలువడిన ప్రభుత్వ గురుకుల జూనియర్ లెక్చరర్ ఇంగ్లిష్ ఫలితాల్లోనూ రెండో ఉద్యోగానికి ఎంపికైంది. మార్చి రెండున దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకోనున్నది. ఒకేసారి రెండు ఉద్యోగాలు సాధించిన వనజ (అర్చన)ను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

గురుకులం ఫలితాల్లో జిల్లా అభ్యర్థుల సత్తా

కె. విష్ణు | చౌకి శ్రీకాంత్ | ఎస్ హరిణి | ఎన్ సౌజన్య

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 29: గురుకుల టీచర్స్ ఫలితాల్లో జిల్లాలోని నలుగురు అభ్యర్థులు సత్తాచాటి జూనియర్ లెక్చరర్లుగా ఎంపికయ్యారు. గత ప్రభుత్వం నిర్వహించిన గురుకులం టీచర్స్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఇందులో అభ్యర్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఆయా సబ్జెక్టుల్లో లెక్చరర్లుగా ఉద్యోగం సాధించారు. జిల్లా కేంద్రంలోని పద్మనగర్‌కు చెందిన ఇద్దరు అభ్యర్థులు కొలిపాక విష్ణు సివిక్స్ సబ్జెక్ట్ లెక్చరర్‌గా, చౌకి శ్రీకాంత్ ఫిజికల్ సైన్స్, ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామానికి చెందిన సద్ది హరిణి తెలుగు లెక్చరర్, తంగళ్లపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన నేరెళ్ల సౌజన్య తెలుగు లెక్చరర్ పోస్టులకు సెలెక్ట్ కావడంపై కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలి

- కలెక్టర్ అనురాగ్ జయంతి

మండల కేంద్రంలో ఓటరు జాబితాను తనిఖీ చేస్తున్న కలెక్టర్

గంభీరావుపేట, ఫిబ్రవరి 29: ఓటరు జాబితాను పక్కాగా రూపొందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గురువారం మండల కేంద్రంలోని 61,62,63 పోలింగ్ స్టేషన్ పరిధిలో ఇంటి నంబర్ల వారీగా కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డబుల్ నమోదుతో పాటు చనిపోయిన వారి పేర్లు జాబితాలో ఉండకూడదని, ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే ముందు బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఆ వివరాలను బీఎల్వో యాప్‌లో నమోదు చేసేలా చూడాలన్నారు. ఓటరు జాబితాలో ఒక ఇంటిలో ఆరు కంటే అధికంగా ఓట్లు ఉంటే ప్రత్యేకంగా పరిశీలించి ధ్రువీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భూపతి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, ఎంపీడీవో రాజేందర్, బీఎల్వోలు ఉన్నారు.

పల్లిమక్తలో దొంగల బీభత్సం

- తాళం వేసి ఉన్న రెండిళ్లలో చోరీ
- 52వేల నగదు, 20 తులాల వెండి ఆభరణాలు అపహరణ
- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

దొంగతనం జరిగిన స్థలాన్ని డాగ్ స్క్వాడ్‌తో తనిఖీ చేస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

కోనరావుపేట, ఫిబ్రవరి 29: మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్‌గా అర్ధరాత్రి వేళ వరుస దొంగతనాలకు పాల్పడుతున్నారు. రోజుకో ఊరును ఎంచుకొని పగలంతా రెక్కీ నిర్వహిస్తూ రాత్రి సమయంలో చోరీ చేస్తున్నారు. బుధవారం కోనరావుపేట మండలంలోని పల్లిమక్త గ్రామంలో దొంగలు బీభత్సం సృష్టించారు. శనిగారం దేవవ్వ అనే ఒంటరి మహిళ తన తమ్ముడు మృతి చెందడంతో ఊరికి వెళ్లింది. ఈక్రమంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడ్డారు. ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందరగా చేయడంతోపాటు బీరువా తాళాలను పగులగొట్టారు. ఇంట్లో ఉన్న రూ.50వేల నగదు, 17తులాల పట్టగొలుసులు, 3 తులాల కాలి మట్టెలు ఎత్తుకెళ్లారు. అలాగే పక్కన తాళం వేసి ఉన్న నందగిరి వజ్రవ్వ ఇంట్లో కూడా చొరబడి రూ.2వేల నగదును అపహరించారు. చుట్టుపక్కల వారి సమాచారంతో ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సిరిసిల్ల నుంచి డ్వాగ్ స్క్వాడ్ బృందాన్ని తెప్పించి చోరీ తీరును పరిశీలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

అరవింద్ (ఫైల్)

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 29: వేములవాడ మండలం చింతాణి ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన చొక్కాల అరవింద్ (24) గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అరవింద్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. ఓ అమ్మాయితో ప్రేమ వ్యవహారం కొనసాగించాడు. ఇటీవల ఆ అమ్మాయికి ఎంగేజ్‌మెంట్ కావడంతో అరవింద్ మనోవేదనకు గురయ్యాడు. గురువారం రాత్రి మారుపాక శివారులోని ఓ రియల్ ఎస్టేట్ వెంచర్‌లో చెట్టుకు ఊరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అరవింద్ బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

'చట్టసభల్లో బీసీలకు వాటా కల్పించాలి'

వేములవాడ, ఫిబ్రవరి 29: చట్ట సభల్లో బీసీలకు వాటాను కల్పించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం మహాపాదయాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహా పాదయాత్ర నిర్వహించడం శుభపరిణామన్నారు. మహా పాదయాత్రకు మద్దతు తెలియజేస్తున్నానన్నారు. ఇక్కడ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి పటేల్, బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రమేశ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్యం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్ యాదవ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటేశ్, బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి మధుబాబు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మానకొండూర్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ కాల్వ కిషన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు. అలాగే, పండిత ఉపాధ్యాయులకు పదోన్నతలు కల్పించాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ జిల్లాశాఖ తరపున ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేసినట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జనపాల వెంకటయ్య, మంద శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు మల్లేశ్, సంతోశ్, లక్ష్మీనారాయణ తెలిపారు.

కుష్టు నివారణకు మెరుగైన వైద్యం అందించాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 29 : జిల్లాలో కుష్టువ్యాధి నివారణకు మెరుగైన వైద్యం అందించాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ రజిత అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలోఎన్ఎల్ఈపీ సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా డాక్టర్ రజిత మాట్లాడుతూ, ముఖ్యంగా జిల్లాలో 26 మందికి కుష్టు వ్యాధికి చికిత్స జరుగుతున్నదని, వచ్చే నెలలో ఎల్‌సీడీసీ మన రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందులో ప్రతి ఆశ కార్యకర్తా ఇంటింటికీ తిరిగి పరీక్షిస్తారన్నారు. సమావేశంలో డీపీఎంవోలు ఆర్ కాశీనాథం, సీహెచ్ శ్రీనివాస్, శ్రీనివాస్‌స్వామి, కే సురేశ్, బాలయ్య, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గొర్రె పిల్లలపై కుక్కల దాడి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 29 : గాలిపెల్లి వారులో గురువారం 20 గొర్రె పిల్లలపై కుక్కలు దాడిచేసి చంపాయని గొర్రెల కాపరులు తెలిపారు. మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు మేత కోసం గాలిపెల్లి శివారులో మేత మేపుతుండగా గొర్రె పిల్లలపై కుక్కలు దాడిచేసి చంపాయని బాధితులు ఆవేదనకు గురయ్యారు. ప్రభుత్వం కాపరులను ఆదుకోవాలని సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ కోరారు.

లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలివ్వాలి

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 29 : డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే పట్టాలివ్వాలని వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దలింగాపూర్ డబుల్ బెడ్రూం ఇండ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లబ్ధిదారులు ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఇండ్ల పట్టాలను ఇవ్వాలన్నారు. ఇండ్ల పట్టాలు ఇవ్వడంలో నిర్ల క్ష్యం చేస్తే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నారం నర్సయ్య, నాయకులు పసుల బాలరాజు, బైండ్ల మల్లేశం, మహేశ్, నర్సవ్వ, రేణుక, లక్ష్మి, భాగ్యలక్ష్మి, చంద్రయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

వివాహ వేడుకలో వినోద్ కుమార్

నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 29 : వంతడుపుల గ్రామానికి చెందిన చిమ్మనగొట్టు శేఖర్‌ఆద్యశ్రీ వివాహం గురువారం రాజరాజేశ్వర గార్డెన్స్‌లో జరగగా కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు జడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణ, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, నాయకులు జక్కుల నాగరాజు, కచ్చు రాజయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమతో ఆదరించి వైద్య సేవలందించండి

మోకీలు మార్పిడి చికిత్స సేవలు పొందిన వారితో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఏరియా సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్ రావు

వేములవాడ, ఫిబ్రవరి 29: ప్రభుత్వ దవాఖానకు వచ్చే నిరుపేదలకు ప్రేమతో వైద్య సేవలందించాలని ప్రభుత్వ